ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.


ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 293 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 30 జనవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## మహా కుంభమేళాలో
# భారీ విషాదం

- తొక్కిసలాటలో కనీసం 20మంది మృత్యువాత
- మౌని అమావాస్యతో భారీగా తరలివచ్చిన భక్తులు
- చీకట్లో ఎటు వెళ్లాల్లో తెలియక గందరగోళంతో ఘటన
- భారీ చెత్తడబ్బాలు కూడా కారణమంటున్న సాక్షులు
- తక్షణం స్పందించిన యూపి ప్రభుత్వం
- అంబులెన్సుల్లో హుటాహుటిన క్షతగాత్రుల తరలింపు



**ప్రయాగ్‌రాజ్,జనవరి 29 (ప్రభాత ఉదయం):** గత పక్షంరోజులుగా కోట్లాది మంది వచ్చినా..సాఫీగా సాగిన మహాకుంభమేళాలో అపశృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంకు చేరుకున్న వేళ తొక్కిసలాట చోటు చేసుకుంది. బుధవారం ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 20మంది మృతిచెందారని ప్రాథమిక సమచారం. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. అక్కడ పోస్టు మార్టం నిర్వహించిన తరవాత మృతదేహాలను బంధువుకలు అప్పగించనున్నారు. తొక్కిసలాట వల్ల 13 అకాడాలు అమృత స్నానం రద్దు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాళ్లు ప్రకటన జారీ చేశారు. త్రివేణి సంగమంలో తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి ఉదయం సుమారు 70 అంబులెన్సులు చేరుకున్నాయి. దాదాపు మూడు గంటల పాటు తరలింపు

..మిగతా 2లో





## మహాకుంభ్ దుర్ఘటనపై
# ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

**ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ తక్షణ స్పందన**
**సహాయక చర్యలపై సిఎంతో ప్రధాని పలుమార్లు సమీక్ష**
**ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా**

**న్యూఢిల్లీ/ప్రయాగ్‌రాజ్,జనవరి 29 (ప్రభాత ఉదయం):** మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ.. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణ సహాయక చర్యలకు ముఖ్యమంత్రి యోగి ఆదేశించారు. ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోడీ ఇప్పటికే మూడుసార్లు యోగితో మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. కుంభమేళా పరిస్థితి పై ప్రధాని మోదీ సమీక్షిస్తూనే ఉన్నారు. తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ప్రధాని ఆదేశిం చారు. యూపీ ప్రభుత్వ అధికారులతో ఆయన టచ్‌లోనే ఉన్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేం దుకు చేపట్టాల్సిన చర్యల్ని ఆయన సూచించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా యూపీ సీఎంతో పరిస్థితి గురించి తెలుసుకున్నారు.మహాకుంభమేళాలో తొక్కిసలాట జరగ డంతో భక్తులకు యుపి సిఎం యోగి ఆదిత్య నాథ్ విజ్ఞప్తి చేశారు. గంగామాతకు సమీపంలోని ఘాట్ వద్ద స్నానాలు చేయాలని సూచించారు. త్రివేణి సంగమం కేంద్రం వైపు వెళ్లి మొక్కులు చెల్లించడానికి ఎవరూ వెళ్లొందంటూ భక్తులను కోరారు. అమృత స్నానం కోసం చాలా ఘాట్‌లు ఏర్పాటు చేశామని, అక్కడ స్నానాలు చేయాలని కుంభమేళాలో ప్రచారం చేశారు. మౌని అమవాస్య సందర్భంగా యుపిలోని ప్రయాగ్ రాజ్ కు భక్తులు తండోపతండాలుగా తరలి రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 20మృతి చెందగా 50 మందికి పైగా భక్తులు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ప్రపంచంలోనే

..మిగతా 2లో

# సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం



**9 మంది భారతీయుల దుర్మరణం**

న్యూఢిల్లీ, జనవరి 29 (ప్రభాత ఉదయం): సౌదీ అరేబియా పశ్చిమ ప్రాంతంలోని జిజాన్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం

..మిగతా 2లో

## పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల
# షెడ్యూల్ విడుదల



**ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్.. 27న ఎన్నికలు**

**హైదరాబాద్, జనవరి 29 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడించనున్నారు. తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. వరంగల్, ఖమ్మం

..మిగతా 2లో

## రైతులపై బిఆర్ఎస్
# మొసలి కన్నీరు

**గతంలో రుణమాఫీ పేరుతో మోసం**
**రైతులపై రూ.11,145 కోట్ల మేర వడ్డీ భారం**
**బడ్జెట్‌లో రూ.72 వేల కోట్ల నిధులు కేటాయించాం**
**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి**



**హైదరాబాద్, జనవరి 29 (ప్రభాత ఉదయం):** రైతులకు సంబంధించి బిఆర్ఎస్‌కు ఏనాడు చిత్తశుద్ధి లేదని, గతంలో వారు చేసిన రుణమాఫీ వ్యవహారమే ఇందుకు నిరదర్శనమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇప్పుడు అది మరచి పోయి తమను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. భూమికి, విత్తనానికి మధ్య ఎలాంటి బంధం ఉందో.. రైతులతో కాంగ్రెస్ పార్టీకి అలాంటి బంధమే ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గతంలో భారాస ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీని కూడా ఏకకాలంలో చేయలేదని.. తద్వారా రైతులపై రూ.11,145 కోట్ల మేర వడ్డీ భారం పడిందన్నారు. గతంలో నాట్లు వేసే సమయం కాదు.. కోతల సమయానికి కూడా రైతుబంధు అందించలేదని

..మిగతా 2లో

# ఆన్‌లైన్ మోసాల గుట్టురట్టు

- 8 రాష్ట్రాల్లో ఆపరేషన్‌తో బట్టబయలు
- దేశవ్యాప్తంగా మొత్తం 576 కేసులు నమోదు
- తెలంగాణలో 74 .. హైదరాబాద్‌లో 33 కేసులు
- మొత్తం రూ. 2.87 కోట్లు ఫ్రీజ్ చేసిన పోలీసులు
- కొన్ని కేసుల్లో బ్యాంకు ఉద్యోగులే నిందితులు
- వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సివి ఆనంద్



**హైదరాబాద్, జనవరి 29 (ప్రభాత ఉదయం):** అమాయకులను టార్గెట్ చేసుకుని ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి ఎనిమిది రాష్ట్రాల్లో ఈ ఆపరేషన్ జరిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లో సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మొత్తం 576 కేసులు నమోదు కాగా.. వాటిలో తెలంగాణలో 74 కేసులు.. హైదరాబాద్‌లో 33 కేసులు నమోదు అయినట్లు వివరించారు. ఈ ఆన్‌లైన్ మోసాల కారణంగా.. రూ. 88.3 కోట్ల మేర బాధితులకు నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే ఈ కేసుల్లో మొత్తం రూ. 2.87 కోట్లు ఫ్రీజ్ చేశామని వెల్లడించారు. ఈ కేసులో ముగ్గురు కీలక సూత్రదారులు ఉన్నారన్నారు. ముంబైకి చెందిన చెందిన జూనైద్ నగదును.. క్రిప్టో కరెన్సికి మారుస్తున్నాడని వివరించారు. ఆ క్రమంలో డిజిటల్ అరెస్ట్ కేసులో ఇద్దరు వైద్యులు మోసపోయారని విశదీకరించారు. గుర్తు తెలియని యాప్స్, గ్రూప్స్‌లో చేరవద్దంటూ ప్రజలకు సీవీ ఆనంద్ సూచించారు. ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్‌తో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక సైబర్ క్రైం విషయంలో అవగాన చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ సుప్రీంకోర్టు పేరుతో ఫేక్ ఆర్డర్ తయారు చేశారన్నారు. అలాగే మీ కేసు క్లోజ్ చేస్తాం నగదు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేయడంతో.. మూడు కోట్ల ఎఫ్‌డీలను నిందితులకు చెల్లించారని తెలిపారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇక ఈ వ్యవహారంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సైతం సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి అన్ని

..మిగతా 2లో



# ఇస్రో ప్రయోగాలకు వందనం

**వందో రాకెట్ ప్రయోగం విజయవంతం**
**నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ రాకెట్-15**
**హర్షాతిరేకం వ్యక్తంచేసిన ఇస్రో ఉద్యోగులు**

**తిరుపతి, జనవరి 29 (ప్రభాత ఉదయం):** ఇస్రో వందో ప్రయోగం విజయవంతమైంది. శ్రీహకరి కోటలోని షార్ నుంచి జీఎస్ఎల్వీ రాకెట్-15 నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని రోదసిలోకి తీసుకెళ్లింది. భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్‌వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5

..మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డప్పు స్వామి

## ఏబిసిడి వర్గీకరణ వల్లే ఎస్సీలకు న్యాయం

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డప్పు స్వామి**

కొత్తకోట, జనవరి 29(ప్రభాత ఉదయం) ఏబీసీడీ వర్గీకరణ వల్లే ఎస్సిలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డప్పు స్వామి అన్నారు. వచ్చే నెల 7వ తేదీన మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు హైదరాబాద్ లో లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహా సభను విజయవంతం చేయాలని కొత్తకోటమున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి లక్ష డప్పులు -వెయ్యి గొంతులు కరపత్రికను మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కరపత్రాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా దండోరా నాయకులు మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ వల్లే ఎస్సిలకు న్యాయం జరుగుతుందని అందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ఏబీసీడీ వర్గీకరణ ను వెంటనే అమలు చేయాలనీ అన్నారు. మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల మాదిగ ఉద్యమాన్ని భుజాన వేసుకొని పోరాటం చేస్తున్నారని ఏబిసిడి వర్గీకరణకు మాలలు అడ్డు తగులుతున్నారని అందుకే 59, ఉపకులాల కు న్యాయం జరగాలంటే హైదరాబాదులో వచ్చేనెల 7న జరిగే లక్ష డప్పులు -వెయ్యి గొంతులు సభకు మాదిగ సోదరులు పెద్ద ఎత్తున తరలి రావాలని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్,బోయేజ్, మిషే క్, ప్రేమ దానం, కృష్ణారెడ్డి,చెన్నకేశవ రెడ్డి, అయ్యన్న, మేస్త్రి శ్రీను, గాడిల ప్రశాంత్, ఇశ్రాయిల్, సుభాష్, సుజ్ఞానం, రాజు, కుమార్, గంధం గట్టన్న, చెన్నయ్య, సంపత్, సంజీవ, నవీన్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల బిజెపి జండా ఆవిష్కరణలో పాల్గొన్న రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాసరెడ్డి, కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ శేఖర్ ముదిరాజ్

## ఏడాదిలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

**కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్**

**చేవెళ్ల బిజెపి జండా ఆవిష్కరణకు కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బయలుదేరిన పార్టీ నాయకులు**

బండ్లగూడ, జనవరి 29(ప్రభాత ఉదయం) చేవెళ్ల పట్టణంలో బుధవారం జరిగిన బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కిస్మత్పూర్ నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీగా చేవెళ్ల కు బయలుదేరారు. ఈ సందర్భంగా నీరుడు శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ... ప్రస్తుతం ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసుకు చెందారన్నారు. సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు పాటిస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బిజెపి పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని తెలిపారు ప్రజా సమస్యల పరిష్కారం కేవలం బీజేపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమం కిరణ్, లక్ష్మణ్ , నరేష్, బాలరాజ్, ప్రేమ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

**మొదటి పేజీ తరువాయి...**

అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక కుంభమేళాలో విషాదం చోటుచేసుకోవడంతో అంతా దిగ్భ్రాంతి నెలకొంది. మౌని అమావాస్య సందర్భంగా నెలకొన్న రద్దీ కారణంగా తొక్కిసలాట జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. 'ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో చోటుచేసుకున్న విషాదం తీవ్ర విచారకరం. ఈ ఘటనతో తమ ప్రియమైన వారిని కోల్పోయిన భక్తులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. బాధితులకు స్థానిక యంత్రాంగం అన్నివిధాలా సాయం చేస్తోంది. దీని గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తోనూ మాట్లాడా. రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా' అని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో రాసుకొచ్చారు. మౌని అమావాస్య సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం భక్తులు పోటెత్తారు. ఈక్రమంలోనే బుధవారం తెల్లవారుజామున రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. బారికేడ్లు విరగడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో కనీసం 20 మంది మృతిచెందినట్లు పలు మీడియా కథనాలు చెబుతున్నాయి. అయితే, యూపీ సర్కారు మాత్రం మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

## సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం

**మొదటి పేజీ తరువాయి...**

ప్రకటించింది. మృతుల కుటుంబ సభ్యులతో పాటు భారత్‌లోని అధికారులతో నిరంతరం మాట్లాడుతున్నామని.. వారికి పూర్తి సహకారం అందిస్తున్నట్లు 'ఎక్స్'లో తెలిపింది. అయితే, ఈ ప్రమాదం ఎలా జరిగింది? మృతులు ఏయే ప్రాంతాలకు చెందినవారనే వివరాలు మాత్రం తెలియలేదు. 'సౌదీ అరేబియా పశ్చిమ ప్రాంతంలోని జిజాన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 మంది భారతీయులు మరణించడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం. బాధిత కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాం. జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్ పూర్తి సహకారం అందిస్తోంది. భారత్‌లోని అధికారులు, బాధిత కుటుంబాలతో టచ్‌లో ఉన్నాం. ఈ ఘటనలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. మరిన్ని వివరాల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు 8002440003(టోల్ ఫ్రీ), 0122614093, 0126614276, 0556122301(చిఠజీబిబం÷ఔ)ఏర్పాటు చేశాం' అని పేర్కొంది. మరోవైపు, ఈ విషాద ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ స్పందించారు. ప్రమాదంలో భారత పౌరుల మరణవార్త తనను తీవ్రంగా కలచివేసిందన్నారు.

## పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**మొదటి పేజీ తరువాయి...**

నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్-నిజామాబాద్, ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ -నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక ఈ జిల్లాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. మెదక్ -నిజామాబాద్- ఆదిలాబాద్ - కరీంనగర్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి ప్రస్తుతం జీవన్ రెడ్డి(కాంగ్రెస్) కొనసాగుతున్నారు. మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ టీచర్ స్థానం నుంచి కూర రఘోత్తం రెడ్డి, వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ స్థానం నుంచి అలుగుబెల్లి నర్సి రెడ్డి కొనసాగుతున్నారు. ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగియనుంది. ఎన్నికల షెడ్యూల్ ఇలా ఉంది. నోటిఫికేషన్ విడుదల ఫిబ్రవరి 3న వెలుబనుండగా, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఫిబ్రవరి 10, నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి 11, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఫిబ్రవరి 13 వరకు ఉంటుంది. పోలింగ్ ఫిబ్రవరి 27 (ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు) జరుగుతాయి. ఓట్లను మార్చి 3వ తేదీని లెక్కించి విజేతలను ప్రకటిస్తారు.

# మహా కుంభమేళాలో భారీ విషాదం





**మొదటి పేజీ తరువాయి...**

పక్రియ జరిగింది. అమావాస్య రోజున స్నానం చేయాలన్న ఉద్దేశంతో.. కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. అధికారులు అంచనా ప్రకారం.. ఇప్పటికే 5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ పరిసరాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు సాయంత్రం వరకు ఆ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి. మౌని అమావాస్య కారణంగా నెలకొన్న రద్దీతో తొక్కిసలాట ఘటన చోటుచేసుకొని పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అనేకమంది గాయపడ్డారు. ఆ భయానక క్షణాలను కొంతమంది ప్రత్యక్ష సాక్షులు మీడియాతో పంచుకున్నారు. విపరీతమైన రద్దీ వల్ల ఎటు వెళ్లాలో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు. చీకట్లో కన్పించని చెత్త బుట్టలు కాళ్లకు తగలడంతో చాలామంది కింద పడిపోయారని పేర్కొన్నారు. 'తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మౌని అమావాస్య నేపథ్యంలో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు ఒక్కసారిగా భక్తులు బయల్దేరారు. తలపై పెద్దపెద్ద లగేజీలతో భక్తులు తరలివచ్చారు. అయితే, ఎటునుంచి వెళ్లాలి.. ఎక్కడ స్నానమాచరించాలన్న దానిపై ఎవరికీ అవగాహన లేదు. పైగా.. యాత్రికుల కోసం ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఇనుప చెత్త డబ్బాలను ఏర్పాటుచేశారు. చిమ్మచీకట్లో అవి ఎవరికీ కన్పించలేదు. దీంతో వాటికి తగిలి చాలామంది కింద పడిపోయారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. చెత్త డబ్బా తగిలి తాను కూడా కింద పడిపోయాయని, ఎలాగోలా అక్కడినుంచి కుటుంబంతో బయటపడ్డానని చెప్పారు. వేరే భక్తులను కాపాడే క్రమంలో స్వల్పంగా గాయపడినట్లు వివరించారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ.. 'ఈ ప్రాంతం నుంచి బయటకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. దానివల్లే పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. చాలామంది మా కళ్ల ముందే కింద పడిపోయారని తెలిపారు. త్రివేణి సంగమానికి కిలోమీటరు దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. భక్తులంతా సంగమం ప్రధాన ఘాట్ వద్దే స్నానాలు చేసేందుకు యత్నించగా ఆ మార్గంలోని బారికేడ్లు విరిగి తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే, మృతుల సంఖ్యపై యూపీ సర్కారు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. తొక్కిసలాట ఘటనతో త్రివేణి సంగమం వద్ద కొంతసేపు పుణ్య స్నానాలను నిలిపివేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించారు. మౌని అమావాస్యను పురస్కరించుకొని భక్తులు పెద్దఎత్తున ప్రయాగ్‌రాజ్ కు చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 9 గంటల వరకు దాదాపు 3 కోట్ల మంది పుణ్య స్నానమాచరించినట్లు అధికారులు తెలిపారు. 12 పూర్ణ కుంభమేళాలతో సమానమైన మహా కుంభమేళాను 144 ఏళ్లకోసారి నిర్వహిస్తారు. అందుకే ఈసారి భక్తుల తాకిడి విపరీతంగా ఉంది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు కొనసాగనుంది. ఇప్పటివరకు 20 కోట్ల మందికి పైగా భక్తులు కుంభమేళాను దర్శించుకొని పుణ్య స్నానాలు ఆచరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీజీ ఎస్పీడీసీఎల్ ఆర్ ఆర్ జోన్ సిజిఎం పాండ్య నాయక్



సమీక్షా సమావేశంలో పాల్గొన్న విద్యుత్ శాఖ అధికారులు

## వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యేక మౌలిక సదుపాయాలు:

**టీజీ ఎస్పీడీసీఎల్ ఆర్ జోన్ సిజిఎం పాండ్య నాయక్**

**వేసవి ప్రత్యేక పనులను సత్వరమే పూర్తి చేయాలి**

మెహదీపట్నం, జనవరి 29(ప్రభాత ఉదయం) వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని టి జి ఎస్ పి డి సి ఎల్ ఆర్ఆర్ జోన్ సీజీఎం పాండ్యా నాయక్ అన్నారు. బుధవారం మెహిదీపట్నం నానల్ నగర్ లోని రాజేంద్రనగర్, సైబర్ సిటీ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ ఈ లు చంద్రశేఖర్, శ్రీరామ్మోహన్ , ట్రాన్స్ కో సిజిఎం చిరంజీవి లతో కలిసి వేసవిలో చేపట్టనున్న ప్రత్యేక పనులపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి విద్యుత్ మౌలిక సదుపాయాలపై సుదీర్ఘ చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీజీఎం పాండ్యా నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజలకు నిరంతర నాణ్యమైన విద్యుత్తును అందించాలని కృతనిక్షయంతో ముందుకు వెళుతుందని ఆ దిశలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సిఎండి ముషారఫ్ సూచనల మేరకు సమీక్షలు నిర్వహించి ఇప్పటికే మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి ఈ లు దామోదర్ రావు, శివశంకర్, రత్నాకర్ రావు, గోపాలకృష్ణ, శ్యాంసుందర్ రెడ్డి లతోపాటు వివిధ వింగుల అధికారులు పాల్గొన్నారు.

## ఇస్రో ప్రయోగాలకు వందనం

**మొదటి పేజీ తరువాయి...**

నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది. భారత్ తన మొదటి పెద్ద ఉపగ్రహాన్ని 1970, ఆగస్టు 10న శ్రీహరికోట నుంచి ప్రయోగించింది. ఇస్రో 99 ప్రయోగాలు చేయడానికి 46 ఏండ్ల సుదీర్ఘ కాలం పట్టింది. ఇప్పటివరకు ఇస్రో సాధించిన ప్రగతి వెనుక పలు తరాల శాస్త్రవేత్తల కృషి ఉన్నదని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం సంచాలకులు రాజరాజన్ మంగళవారం మీడియాకు తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ అత్యుత్తమ అంతరిక్ష సంస్థగా ఎదిగిన ఇస్రో భారత అంతరిక్ష చరిత్రలో మరో మైలురాయిని సాధించింది. ఇస్రో తన వందో ప్రయోగాన్ని బుధవారం ఉదయం ప్రయోగించింది. శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ఉదయం 6-23 గంటలకు రాకెట్‌ని ప్రయోగించింది. రెండవ లాంఛ్ ప్యాడ్ నుంచి రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. ఇస్రో అభివృద్ధి చేసిన నావిగేషన్ ఉపగ్రహాన్ని రాకెట్ నింగిలోకి మోసుకెళ్లింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఆర్బిట్‌లో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇస్రోకి ఇది వందవ రాకెట్ ప్రయోగం. కాగా డాక్టర్ నారాయణన్ ఇస్రో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక ఇది మొదటి ప్రయోగం. కాగా ఈ ప్రయోగం విజయవంతమైంది. ఈ ఏడాది ఆరంభంలోనే నింగిలో రెండు ఉపగ్రహాలని డాకింగ్ ద్వారా రెండు కలిపి ఇస్రో సత్తా చాటింది. ఈ ఏడాది మరో రెండు డాకింగ్ ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపనుంది. అతిత్వరలో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. 27 గంటల 30 నిమిషాల కౌంట్ డౌన్ అనంతరం బుధవారం ఉదయం సరిగ్గా 6.23 గంటలకు ఈ-15 రాకెట్‌ని ప్రయోగించారు. రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఉఃుక్ష ఆర్బిట్‌లోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో ఆనందం వెల్లివెరిసింది. భారత భూభాగంపై సముద్ర తీరానికి 1500 కి.మీ మేర మెరుగైన నావిగేషన్ సిస్టం అందుబాటులోకి తీసుకు రావడమే లక్ష్యం. అమెరికా తరహాలో జీపిఎస్, వ్యవసాయం, అత్యవసర సేవలు, విమానాల రవాణా, మొబైల్ లొకేషన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచ దేశాలకు మన దేశకీర్తిని ఇస్రో మరోసారి చాటింది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ డాక్టర్ వీ.నారాయణన్ మాట్లాడుతూ.. ప్రయోగం జరిగిన 19 నిమిషాల 10 సెకండ్ల రాకెట్ ప్రయాణం తరువాత ఉపగ్రహం కక్షలోకి చేరుకుందన్నారు. ఉపగ్రహం 10 ఏళ్ళ పాటు అంతరిక్షం నుంచి నావిగేషన్ సేవలు అందిస్తుందని, ఈ ప్రయోగ విజయం భారత దేశానికి ముఖ్యమైన మైలు రాయి అని ఆయన వ్యాఖ్యానించారు. ఇది ఇస్రో ప్రయోగించిన వందవ రాకెట్ కావడంతో ప్రత్యేకత సంతరించుకుందని.. ఇస్రో విశిష్ట ప్రయోగాల అభివృద్ధిలో సతీష్ ధావన్, ఏపీజే అబ్దుల్ కలామ్ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు తన 100 ప్రయోగాల ద్వారా 548 శాటిలైట్‌లను కక్ష్యల్లోకి ప్రవేశపెట్టిందని డాక్టర్ వీ.నారాయణన్ పేర్కొన్నారు.

## ఆన్‌లైన్ మోసల గుట్టురట్టు

**మొదటి పేజీ తరువాయి...**

బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారులు సైతం హాజరయ్యారని వివరించారు. అయితే సైబర్ క్రైం అరికట్టడంలో కీలక పాత్ర పోషించాలని బ్యాంకు అధికారులకు ఆయన సూచించారు. దీనిపై ఓ కమిటీ ఏర్పాటు చేశామని.. ఆ నివేదిక అందజేసిన వెంటనే చర్యలు చేపడతామని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ఇక నిందితులు మూడు రకాల సైబర్ క్రైమ్‌కు పాల్పడ్డారని వివరించారు. ఇందులో 52 మంది నిందితుల ప్రమేయం ఉందన్నారు. అలాగే ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను సైతం అరెస్ట్ చేశామని చెప్పారు. ఫేస్ బుక్ బ్రౌజింగ్‌తోపాటు వాట్సప్ గ్రూప్ ద్వారా నిందితులు ఆకర్షిస్తున్నారన్నారు. వ్యక్తిని లక్ష్యంగా చేసుకొని రూ. 93 లక్షల ట్రేడింగ్ ఫ్రాడ్ చేశారన్నారు. మరో బాధితుడు అయితే.. రూ. 2.06 లక్షల మేర విడతల వారీగా నగదు కోల్పోయాడన్నారు. అనీషా యాప్ ద్వారా వాట్సప్ గ్రూప్‌లో ఇన్వెస్ట్ చేసి మోసపోయాడరన్నారు. మ్యూల్ అకౌంట్ ఓపెన్ చేసి.. బ్యాంకు అధికారుల సహకారంతో ఫ్రాడ్ చేస్తున్నారని చప్పారు. విద్యావంతులు సైతం మోసపోతున్నారని చెప్పారు. గతేడాది రూ. 3, 500 కోట్లు సైబర్ క్రైమ్ ద్వారా మోసం జరిగిందని వివరించారు. అయితే ఈ కేసుల్లో కేవలం 13 శాతం మేరకే రికవరీ అయిందన్నారు. సైబర్ క్రైమ్‌లో నగదు రికవరీ కావడం చాలా కష్టమనన్నారు. అయితే ఈ మోసాలపై అవగాహనం చాలా ముఖ్యమన్నారు. నిందితులు ఇతర రాష్ట్రాలు, దేశాలకు చెందిన వ్యక్తులు కావడంతో.. ఈ కేసులు దర్యాప్తు చేయడం చాలా కష్టతరంగా మారుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు.

## రైతులపై బిఆర్ఎస్ మొసలి కన్నీరు

**మొదటి పేజీ తరువాయి...**

విమర్శించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని విశ్వసించే ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో రూ.72 వేల కోట్ల నిధులు వ్యవసాయం, అనుబంధ రంగాలకు కేటాయించినట్లు తుమ్మల చెప్పారు. 'పదేళ్ల భారాస పాలనలో తెలంగాణ రైతులు పడిన ఇబ్బందులు గమనించాం. వారి కన్నీరు తుడవడమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రైతు రుణమాఫీ చేశాం. వరికి బోనస్.. మా ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసింది. సాగు చేసే రైతులకు నిజమైన భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలు ప్రారంభించాం. గత ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా మారిన వ్యవసాయ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నాం. రైతును రాజును చేసేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని పేర్కొన్నారు.

## జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో

# శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

రాజేంద్రనగర్, జనవరి 29(ప్రభాత ఉదయం): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి వ్యవసాయం అత్యంత ప్రాధాన్యతాంశమని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా, వడ్లకు బోనస్, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి ఎన్నో పథకాలని అమలు చేస్తున్నామని వివరించారు. ఏడాదికి వ్యవసాయ రంగానికి సుమారు 50 వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని తెలిపారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఆయన సందర్శించారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో జరిగిన విద్యార్థులతో ఇష్టాగోష్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన సొంత జిల్లాలో నెలకొన్న ఈ విశ్వవిద్యాలయం అంటే తనకెంతో అభిమానం అన్నారు. అలాగే తన జిల్లా పరిధిలోని తాండూర్ కందికి భౌగోళిక గుర్తింపు లభించి అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించడం సంతోషదాయకం అని స్పీకర్ అన్నారు. ఈ గుర్తింపు వెనక వ్యవసాయ విశ్విద్యాలయం కృషి ఎంతో ఉందన్నారు. సమర్థుడు, మేధావి అయిన ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య నేతృత్వంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయం భూములు మరియు ఆస్తుల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అందుకు తాను పూర్తిగా సహకరిస్తానన్నారు. విశ్వవిద్యాలయానికి సంబంధించి నిధులు, నియామకాలు,




బోధన బోధనేతర సమస్యల గురించి స్థానిక శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్, ఉపకులపతిని తీసుకొని ముఖ్యమంత్రితో చర్చిస్తామని హామీ ఇచ్చారు.

### గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా :

గత పాలకుల అస్తవ్యస్త పరిపాలన వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. గత పాలకులు చేసిన అప్పులు వడ్డీలు కూడా ప్రస్తుత ప్రభుత్వానికి తలకు మించిన భారం అయిందన్నారు. అయినా అన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రైతులకి అధిక మొత్తం నిధులు కేటాయిస్తూ, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ప్రభుత్వ ఉ ద్యోగులకు సకాలంలో జీతాలు అందిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయ సమగ్ర అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు.

ఉపకులపతిగా నియమితులైన కొన్ని నెలల్లోనే ఆల్దాస్ జానయ్య విశ్వవిద్యాలయ అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టారని స్థానిక రాజేంద్రనగర్ శాసనసభ్యుడు టి. ప్రకాష్ గౌడ్ అభినందించారు. సవాళ్లను అధిగమిస్తూ విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. అందరి సహకారంతో ఈ మధ్యనే విశ్వవిద్యాలయ వజ్రోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని ఉపకులపతి ఆల్దాస్ జానయ్య అన్నారు. రైతాంగం, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది అభివృద్ధి, సంక్షేమం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా విశ్వవిద్యాలయ భూములను పూర్తిగా రక్షిస్తామన్నారు. అన్యాక్రాంతం, ఆక్రమణలకు గురైన భూముల్ని వెనక్కి తీసుకుంటామన్నారు. రైతుల కళ్ళల్లో కొత్త వెలుగులు తీసుకురావడానికి కృషి చేస్తామని ఆల్దాస్ జానయ్య వివరించారు. స్కిల్ యూనివర్సిటీతో భాగస్వామ్యం కుదుర్చుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయానికి నిధులు పెంచాలని, నియామకాలు చేపట్టాలని, కొత్త వసతి గృహాలు నిర్మించాలని విద్యార్థులు కోరారు. అలాగే పరిశోధనలకి నిధులు అత్యధికంగా కేటాయించాలని, ఖాళీ పోస్టుల్ని భర్తీ చేయాలని, హెల్త్ కార్డులు, మెడికల్ రియంబర్స్మెంట్ నిధులు మంజూరు చేయాలని బోధన, బోధ నేతర సిబ్బంది కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన వ్యవసాయ అనుబంధ రంగాల పీహెచ్ డీ స్కాలర్స్

## అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఉద్యోగాల నియామకాలను చేపట్టండి

### స్కాలర్ షిప్‌లను పెంచండి

బుద్వేల్, జనవరి29(ప్రభాత ఉదయం) విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న అధ్యాపకుల పదవీ విరమణ వయస్సును పెంచవద్దని వ్యవసాయ అనుభంద రంగాలలో పీహెచ్డీ చేస్తున్న స్కాలర్స్ కోరారు. ఈ మేరకు బుదవారం రాజేంద్రనగర్ కు వచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కాటం శ్రీదర్, కొర్ర శంకర్, ఆర్. రాకేశ్, శ్రీపూజ, మధుకర్, శేఖర్ లు మాట్లాడుతూ, తెలంగాణ వ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో పీజీ, పీహెచ్డీలు పూర్తి చేసి ఉద్యోగాల కోసం అనేక మంది ఎదురుచూస్తున్నారని, నోటిపికేషన్లు ఇచ్చి విశ్వవిద్యాలయాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలను చేపట్టాలన్నారు. పీహెచ్డీ విద్యార్థులకు ఇస్తున్న 24నెలల స్కాలర్ షిప్ ను పెంచి 36 నెలలకు ఇవ్వాలన్నారు. ఎమ్మెస్సీ విద్యార్థులకు 20 నెలలకు ఇస్తున్న స్కాలర్షిప్ లను పెంచి 24 నెలలకు ఇవ్వాలన్నారు.



ఇద్దరు పిల్లలతో ఖుమేరా బేగం

## తన భర్త వేదిస్తున్నాడని ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు

బుద్వేల్, జనవరి29 (ప్రభాత ఉదయం): తన భర్త తనను పట్టించుకోవట్లేదని ఓ మహిళ అత్తాపూర్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. వివరాలు ఈ విదంగా ఉ న్నాయి.... హసన్ నగర్ కు చెందిన ఖుమేరాబేగం(25) తో యాకూత్ పూర కు చెందిన అక్బర్ ఖాన్ (26) కు ఐదు సం వత్సరాల క్రితం వివాహం జరిగింది. అక్బర్ ఖాన్ ఏసీ మెకానిక్ గా పనిచేస్తు కుటుంబాన్ని పోషిం చేవాడు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. వీరు చాంద్రాయణగుట్ట బాబానగర్ లో నివాసం ఉండేవారు. నెలన్నర క్రితం భార్యభర్తలు గొడవపడ్డారు. ఖుమేరా బేగం తల్లిదండ్రుల వద్దకు హసన్ నగర్ కు రాగా, అక్బర్ ఖాన్ ఆయన తల్లిదండ్రుల వద్దకు యాకూత్ పూర వెళ్లిపోయాడు. భర్త కు ఫోన్ చేసినా ఎంతకు స్పందించకపోవడంతో ఖుమేరాబేగం బుదవారం అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాను ఏడు నెలల గర్భిణీగా ఉన్నానని, తన భర్త తనను పట్టిం చుకోవడం లేదని ఫిర్యాదు లో పేర్కొంది. కేసు నమోదు చేసుకున్న అత్తాపూల్ ఇన్స్ పెక్టర్ టి.వెంకట్రామిరెడ్డి అక్బర్ ఖాన్ ను పిలిపించి మాట్లాడగా, తన భార్య తరచు గొడవపడి పుట్టింటికి వెళ్లి పోతుంటుందని, ఆమెతో వేగలేకపోతున్నానని తెలిపాడు. తనపై 2022లో రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందన్నారు. అయినా ఆమెతో కలసి మెలసి ఉంటుంటే ఏదో ఒక వంకతో గొడవ పడుతుందని తెలిపాడు. కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



వ్యవసాయ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య ను మర్యాద పూర్వకంగా కలసిన డాక్టర్ హిమాన్షు పాఠక్

## వ్యవసాయ వర్శిటీ వీసీ ప్రొఫెసర్ ఆల్టాస్ జానయ్యతో ఇక్రిశాట్ నూతన డీజీ గా ఎంపికైన డాక్టర్ హిమన్షు పాఠక్ భేటీ

బుద్వేల్, జనవరి29 (ప్రభాత ఉదయం): ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ గా ఎంపికైన డాక్టర్ హిమాన్షు పాఠక్ బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ను రాజేంద్రనగర్ లోని అగ్రిహబ్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ హిమాన్షు పాఠక్ ప్రస్తుతం భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) కు డైరెక్టర్ జనరల్ గా పనిచేస్తున్నారు. మార్చిలో ఆయన ఇక్రిశాట్ డైరెక్టర్ గా భాద్యతలు తీసుకోనున్నారు. డాక్టర్ హిమాన్షు పాఠక్ ను ప్రొఫెసర్ ఆల్టాస్ జానయ్య అభినందించారు. ఇక్రిశాట్ తో ఉన్న భాగస్వామ్యాన్ని మరింత పటిష్ఠ పరిచి నూనె గింజలు, చిరుదాన్యాలు, పప్పు దాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు తగు సాంకేతిక సహాయాన్ని అందించాలని జానయ్య కోరారు. దానికి డాక్టర్ హిమాన్షు పాఠక్ సానుకూలంగా స్పందించారు. తన మతు సహకారాన్ని తెలం గాణ వ్యవసాయ అభివృద్ధికి అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, డాక్టర్ హిమాన్షు పాఠక్ ఐసీఏఆర్ ఏఆర్ఎస్ లో బ్యాచ్మెట్లు కావడం, పిలిప్పీన్స్ లోని అం తర్జాతీయ వరి పరిశోధన స్థానంలో సహ శాస్త్రవేత్తలుగా పనిచేయడం తో అనాటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు



దుకాణాలలో పత్రాలు పరిశీలిస్తున్న పోలీస్ అధికారులు

## శంషాబాద్‌లో లాడ్జిలు పాన్‌షాప్‌లపై పోలీసుల మెరుపు దాడి

శంషాబాద్, జనవరి 29( ప్రభాత ఉదయం) శంషాబాద్ లో విచ్చలవిడిగా వెలుతున్న లాడ్జిలు. గంజాయి విక్రయాల కు కేంద్రంగా మారుతున్న పాన్ షాప్ లపై శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం మెరుపు దాడులు నిర్వహించారు. శంషాబాద్ ఎసిపి శ్రీనివాస్ గంజాయి అరికట్టడం కోసం ప్రత్యేకంగా నాలుగు బృందాలను ఏర్పాటు చేశారు. మొత్తం 50 మంది సిబ్బంది తో ఆర్.జి పోలీస్ స్టేషన్ పరిధిలో ని లాడ్జీలు, పాన్ దుకాణాలు బెల్టు దుకాణాలను తనిఖీ చేశారు. మధురానగర్‌లో ట్రేడ్ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న. సీసీటీవీలు జీఎస్టీ. ఫైర్ సేఫ్టీ లేని 4 లాడ్జీలను గుర్తించారు. మూడు గుట్కా కేసులు నమోదు చేసినట్లు ఆర్ జి ఐ ఏ సి ఐ బాలరాజు తెలిపారు. ఈ కేసులలో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. 30 వేల రూపాయల విలువ గల గుట్కాను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. రెండు ఎక్సైజ్ కేసులు నమోదు చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు బాలరాజు వివరించారు.

## రైతుల జీవితాలలో వెలుగులు నింపాలంటే సంవత్సరానికి రూ.100 కోట్లు కేటాయించండి



సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు వినతి పత్రం అందచేస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

బుద్వేల్, జనవరి29(ప్రభాత ఉదయం) : వ్యవసాయ విధ్యనభ్యసిస్తున్న విద్యార్థులు, విశ్వవిద్యాయలంలో పనిచేస్తున్న ఉ ద్యోగులు, రైతులు, పర్యావరణ పరిరక్షణ నే ద్యేయంగా ముందుకు సాగుతున్నామని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాల ఆడిటోరియం లో బుధవారం శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్, విద్యార్థులతో జరిగిన ముఖాముఖీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 50 శాతం పైగా జనభా అభివృద్ధికి పాటుపడుతున్న వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంవత్సరానికి రూ. 100 కోట్లు కేటాయిం చాలన్నారు. జీతాలతో కాకుండ సంవత్సరానికి వంద కోట్లు కేటాయించినట్లయితే వ్యవసాయ రంగాన్ని, రైతుల సంక్షేమానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపడతామన్నారు. రైతు జీవితాలలో వెలుగులు నింపడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, వ్యవసాయ విశ్వవిద్యాలయం తన నియోజకవర్గంలో ఉండటం సంతోషకరమైన విషయమన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. వర్సిటీ ఆస్తుల ఆక్రమణ కాకుండ జాగ్రతలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు మాట్లాడిన పీహెచ్ డీ స్కాలర్స్ జి.సుష్మ, ఉదయాజ్, తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ బి.విద్యాసాగర్, వర్శిటీ బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ యాదవ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి నిధులు ఇవ్వాలని, అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలను చేపట్టాలని, స్కాలర్షిప్ లను పెంచాలని, ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్లుల ఏరియర్స్ చెల్లించాలని, హస్టల్ భవనాలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

### ఆరాంఘర్-దుర్గానగర్ రహదారిలో

## డివైడర్ పనులను త్వరగా ప్రారంభించండి

బుద్వేల్, జనవరి29(ప్రభాత ఉదయం): అరాంఘర్ చౌరస్తా నుంచి దుర్గానగర్ చౌరస్తా వరకు రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ ను తవ్వి వదిలేయడంతో వాహనదారులు, పాదచా రులు ఇబ్బం దులు పడుతున్నారని సీపీఎం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జె.రుద్రకుమార్ అన్నారు. బుధవారం సీపీఎం సీనియర్ నాయకులు జి.కురుమయ్య, ఎస్.రామోహన్ ల ఆధ్వర్యంలో ఆరాం ఘర్ నుంచి దుర్గానగర్ వరకు తవ్వి వదిలేసిన డివైడర్ వద్ద నిలబడి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జె.రుద్రకుమార్ మాట్లాడుతూ, రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ ను పెద్దదిగా చేస్తామని నెలరోజుల క్రితం తవ్వి వదిలేసారన్నారు. దీంతో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ పాడై లైట్లు వెలుగడం లేదన్నారు. ఆ రహదారిలో అందకారం నెలకొన్నదన్నారు. రోడ్డు దాటేవారికి, వాహనాలు నడిపే వారికి చాలా ఇబ్బందిగా ఉందన్నారు. రోడ్డు మధ్యలోకి తవ్వి వదిలేసిన కంకర రాళ్లు వస్తుండవటంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జీహెచ్ఎంసీ, హార్టికల్చర్ శాఖలు స్పందించి వెంటనే ఈ పనులను ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పీసీకే భాస్కర్, బచ్చులకూర స్వామి, బాబుమియా, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.




దుర్గా నగర్ రోడ్డులో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు



రాజేంద్రనగర్ కు వచ్చిన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలసి సన్మానిస్తున్న షెడ్యుల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అద్యక్షుడు రాజు వస్తాద్, పచ్చ శ్రీనివాసులు, వేము వందనం, డాక్టర్ ఎం.గోవర్ధన్ తదితరులు.

- ప్రభాత ఉదయం. బుద్వేల్

## బీఆర్ఎస్ నాయకుడు కొత్తురు మల్లేశ్ అనారోగ్యంతో మృతి

బుద్వేల్, జనవరి29(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, అత్తాపూర్ డివిజన్ వార్డు కమిటి మాజీ సభ్యురాలు కొత్తురు శారధ భర్త కొత్తురు మల్లేశ్ (50) బుధవారం హైదరూడలోని ఆయన నివాసంలో అనారోగ్యంతో మృతి చెందారు. కొత్తురు మల్లేశ్ మరణవార్త గురించి తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ లో మొదటి నుండి కొత్తూరు మల్లేష్ చురుకుగా పనిచేస్తున్నారని గుర్తు చేసుకున్నారు.







సమావేశంలో మాట్లాడుతున్న ఎం ఎ ఖరీం

## యవ్వన దశ కీలకమైనది

### ప్రముఖ సైకాలజిస్ట్ ఎం ఎ కరీం

బుద్వేల్, జనవరి29(ప్రభాత ఉదయం) : జీవితంలో అత్యంత కీలకమైన దశ యవ్వన దశ అని ఈ దశలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగానే జీవిత భవితవ్యం ఉ ంటుందని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఎ కరీం అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ లోని సీటీఐ కాన్ఫరెన్స్ హాల్ లో యువజన, క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ట్రైబల్ యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఝార్కండ్, చత్తీస్ గడ్ రాష్ట్రాలకు చెందిన యువతీ యువకులు పాల్గొన్నారు. వారినుద్దేశించి డాక్టర్ ఎం ఎ కరీం మాట్లాడుతూ. యుక్త వయస్సు నిర్ణయాలే భవిష్యత్తు కు పునాదులుగా నిలుస్తాయన్నారు. దిశ నిర్దేశంలో స్థిరత్వం కోల్పోకుండా ఉండాలంటే వ్యక్తిగత శ్రద్ధ. పట్టుదల అవసరం అన్నారు. యువత అధునిక వ్యసనాలకు భానిసగా మారి మానవీయ సహజ సంబంధాలకు దూరమౌతున్నారన్నారు. మద్యం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని "అన్నారు. అంతర్జాల వినియోగంలో విచ్చలవిడిగా వ్యక్తిగత వ్యత్యాసాలకు లోనై దారి తప్పుతున్నా రని ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్ ఫోన్ లో అధిక సమయం గడిపే యువత మానసిక రుగ్మతలకు గురౌతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం హైదరాబాద్ జిల్లా అధికారిణి కుష్బు గుప్తా, ప్రవీణ్, పి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కు వచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలసి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి. చిత్రం లో వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య ను చూడవచ్చు.

- ప్రభాత ఉదయం, బుద్వేల్




## ఎంవిఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తల్లులకు అవగాహన

### బాలల హక్కుల పై శిక్షణ కార్యక్రమం

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి29(ప్రభాత ఉదయం)బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంవిఎఫ్ స్టేట్ చీఫ్ కోఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. బుధవారంకేటీదొడ్డి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంవిఎఫ్ ఆధ్వర్యంలో తల్లుల సంఘం సభ్యుల కు బాలల హక్కుల, బాల్య వివాహాల పై మదర్స్ అసోసియేషన్ సభ్యులకు ఎంవిఎఫ్ స్టేట్ చీఫ్ కోఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులంతా పనుల్లో కాదని.. బడుల్లో ఉండాలన్నారు. అప్పుడే దేశ ప్రగతి సాధ్యమని పేర్కొన్నారు. బాలలను పనుల్లో పెట్టుకుంటే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి భద్రత, రక్షణ, సంరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. అనంతరం కేటీదొడ్డి ఎంఇఓ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పిల్లల హాజరు శాతం పెంచే విధంగా తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని, తల్లుల సంఘం బాధ్యత తీసుకోవాలని సూచించారు. అదే విదంగా ప్రతి ఒక్క తల్లి తమ పిల్లలు స్కూల్‌కు వెళ్లుతున్నారా లేదా స్కూల్ కు వెల్లి వివరాలు సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంవిఎఫ్ కన్వీనర్ లు, కో కన్వీనర్ లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పదోన్నతి పొందిన ఉదయ్ కిరణ్ ను సన్మానిస్తున్న నాయకులు

## పదోన్నతి పొందిన నాయబ్ తహసీల్దార్‌కు ఘన సన్మానం

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి29(ప్రభాత ఉదయం)కేటిదొడ్డి తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఐ గా విధులు నిర్వహిస్తున్న జి.ఉదయ్ కిరణ్ ను నాయబ్ తహసీల్దార్ గా పదోన్నతి పొందారు. ఆయన పదోన్నతి పై జిల్లా సవిల్ సప్లయ్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. అదేవిధంగా గట్టు నాయబ్ తహసీల్దార్ శివశంకర్ ను కేటిదొడ్డి తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొంది పదోన్నతి పొంది బదిలీపై వెళ్లుతున్న ఎంఆర్ఐ ఉదయ్ కిరణ్ ను బుధవారం కేటిదొడ్డి తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ నాయకులు శ్రీపాదరెడ్డి, మండల ప్రజలు వెంకటేష్ నాయుడు, రంగప్ప, మన్నెప్ప, వచ్చానాయక్ తదితరులు శాలువాతో సన్మానించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తకోట పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం

### ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

కొత్తకోట, జనవరి 29(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కొత్తకోట మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తకోట మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ పలు సమస్యలు, అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ... కొత్తకోట అభివృద్ధికి సంబంధించిన విషయాలపై అధికారులతో అడిగి తెలుసుకున్నానని, గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి వచ్చిన 19 కోట్ల 80 వేల రూపాయల నిధులు వచ్చాయని దీంట్లో 17 అభివృద్ధి పనుల ప్రతిపాదనలు చేసి కేవలం ఎనిమిది కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసి కేవలం 7 పనులు మాత్రమే చేశారని చెప్పారు. మేము అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి తో అభివృద్ధి చేస్తున్నామని 2కోట్ల 28లక్షల రూపాయల స్టాంప్ డ్యూటీ అమౌంట్ మున్సిపాలిటీలో జామచేయడం జరిగిందని చెప్పారు. పెండింగ్ వున్న పనులు అన్నీ కూడా బిఆర్ఎస్ హాయంలోనే ఆగిపోయాయని ఎద్దేవ చేశారు. కొత్తకోట ను అభివృద్ధి చేశామని చెప్పిన బిఆర్ఎస్ నాయకులూ దీనికి సమాధానం చెప్పాలని అన్నారు. సోషల్ మీడియా ద్వారా చాలామందికాంగ్రా వచ్చిన తర్వాత కొత్తకోట కు గ్రహణ పట్టిందని కొందరు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, విధివిధానాలు పట్టించుకోకుండా కొత్తకోట రోడ్డు మధ్యలో ఆఘమేఘాల మీద డివైడర్ కట్టేరే తప్ప అభివృద్ధి చేసింది శూన్యమని అన్నారు. కొత్తకోటలో బాలికల హైస్కూల్ లో ఆడపిల్లలు కాలకృత్యాలు తీర్చుకోవడానికి కూడా ఇబ్బందులు పడ్డారని, త్వరలో ఒక కోటి యాభై లక్షలతో పాఠశాల నిర్మాణం చేయబోతున్నామని అన్నారు. డ్రైనేజ్ తో కూడుకున్నటువంటి సిసి రోడ్ల నిర్మాణం చేపడుతామని కొత్తకోట మున్సిపాలిటీకి 38 లక్షల లీటర్ల మంచినీరు అవసరమని,ప్రస్తుతం 25 లక్షల లీటర్ల మాత్రమే ప్రజలకూ అందుతున్నాయన్నారు. కరెంటు సమస్య లేకుండా చూస్తామని 2014...2024 వరకు 30వేల జనాభా వున్న కొత్తకోటలో ఆరు పడకల హాస్పటల్ మాత్రమే వుందని,ముందస్తు ఎన్నికల కోసం తూతూ మంత్రంగా హాస్పటల్ ప్రొసీడింగ్ తెచ్చామని గొప్పలు చెప్పుకున్నారని విమర్శించారు, 10సంవత్సరాలు అధికారంలో వున్న మీరు గాడిద పండ్లు తోమి కొత్తకోట అభివృద్ధిని గాలికే వదిలేశారని, మీరు పనిచేయలేక మాపై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. అమృత్ స్కీం కింద వచ్చిన ట్యాంకులను మేమూ ఆపుతున్నమని బిజేపి నాయకులూ అంటున్నారని,త్వరలోనే దానిక కావాల్సిన భూమిని సేకరించి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మాజీ జెడ్పిటిసి పీజే బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచుపల్లి యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు బోయే జ్,కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణఅధ్యక్షులు మేస్త్రి శ్రీను,సా క బాల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి: డి.ఎస్.పి మొగులయ్య





విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న డిఎస్పి మొగులయ్య

గద్వాల జిల్లా ప్రతినిధి(గట్టు) జనవరి 29(ప్రభాత ఉదయం)కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని డి.ఎస్.పి మొగులయ్య విద్యార్థులకు సూచించారు. బుధవారం గట్టు మండల పరిధిలోని చాగదోన గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో మాజీ ఎంపీపీ విజయకుమార్ అద్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమానికి డిఎస్పి మొగులయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ ఉరుకుందుశెట్టి, గట్టు ఎస్సై కేటీ మల్లేష్ పాల్గొన్నారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితేనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్య అనేది ఒక ప్రభుత్వ ఉద్యోగి కే కాదు భవిష్యత్తుని నేర్పిస్తుందని అన్నారు. విద్యార్థులు నేటి బాలలే రేపటి పౌరులు అని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి ఒక ప్లాన్ చేసుకొని ప్రతిరోజు ఒక టైం టేబుల్ చేసుకోవాలని ఆయన కోరారు. వచ్చిన అవకాశాన్ని స్వదియోగం చేసుకోవాలన్నారు. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులపై ఉంటుందన్నారు. చదువు అనేది ఒక ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడానికి కాదు, చదువు అనేది జీవితం అనేది నేర్పిస్తుంది, పౌరుడిగా పౌరురాలుగా గొప్పగా మంచి చెడు తెలుస్తుంది కానీ, పుస్తకం మొత్తాన్ని చదవాలి, అప్పుడే దాంట్లోని మొత్తం మనకు తెలుస్తుంది. అది ఏంటో ఒక పుస్తకం మొత్తం సముద్రం లాంటిదని పుస్తకం మొత్తం చదవాలి, అప్పుడే దానిలోను ఉన్న ప్రశ్నకు జవాబు చెప్పడం గాని రాయడం గాని వస్తుంది, ఉపాధ్యాయులు ఇచ్చిన ఇంపార్టెంట్ ప్రశ్నలు కూడా వాటిల్లో వస్తున్నాయి, అలా కాకుండా మనం బట్టి పట్టి చదివితే అది అప్పటికి మాత్రమే ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు. మనం చూస్తా ఉంటాం వేలవేల ఫీజుల్లో పట్టణాలలో కదుతుంటాం కానీ ఇలాంటి పాఠశాలలు ఎక్కడ చూడలేము ఇలాంటి వసతులు కూడా ఎక్కడ ఉండవు కానీ, ఇప్పుడు విద్యార్థులు అదృష్టవంతులని, ఇప్పుడు ఇలాంటి గొప్ప అవకాశం మీ పాఠశాలలో ఉన్నాయి అని ఆయన అన్నారు. ఇప్పుడు పదవ తరగతి పరీక్షలు 45 రోజులు మాత్రమే మనకు అవకాశం అందులోనే పది రోజులు మనం తీసేసుకుంటే 35 రోజులు మాత్రమే మిగులుతుంది, ఒక్కొక్క సబ్జెక్టుకి ఐదు రోజులు సమయం ఉన్నది దాని ఒక రూపంగా ఏర్పాటు చేసుకొని మంచిగా చదువుకోవాలని ఆయన అన్నారు ఎంత చదివితే అంతా మంచి మార్కులు వస్తాయి కనుక ప్రతిరోజు ఉదయం నాలుగు గంటల 30 నిమిషాలకు లేచి ప్రతిరోజు చదివితే ఏదన్నా సాధించవచ్చు అని ఆయన అన్నారు.అంతేకాకుండా ఇప్పుడున్న సమాజంలో ఆడపిల్లలకు 16 నుంచి 17 సంవత్సరాల వచ్చేసరికి చాలా చోట్ల మిస్సింగ్ కేసులు నమోదు అవుతున్నాయి. అంతేకాకుండా 16 సంవత్సరాలు వయసుకు వచ్చేపాటికి ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసి తల్లిదండ్రుల యొక్క బరువుని తీర్చుకోవాలని అనుకుంటున్నారు. అలా కాకుండా వారిని మంచి చదివిస్తే వారు ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా పాఠశాల సమయంలో ఎవరు కూడా పాఠశాలలోనికి ఇతరులు వెళ్ళకూడదు. అలా వెళితే అక్కడున్న విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇబ్బంది పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రతిరోజు జోగులాంబ గద్వాల జిల్లాలో ఏదో ఒకచోట ఒకరికి ఇద్దరుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందుతున్నారు. మందు తాగి బండ్లు నడిపి,లేకపోతే హెల్మెట్ ధరించక ఇలా రోడ్డు ప్రమాదాలుగా గురవుతున్నారు కనుక, ఒక ఇంటి యజమాని చనిపోతే వాళ్ళ యొక్క కుటుంబ సభ్యులు రోడ్డున పడే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయి కనుక, ప్రతి ఒక్కరు కూడా ఎలిమెంట్ ధరించి డ్రైవింగ్ చేయాలని ఆయన సూచించారు. అంతేకాకుండా విద్యార్థులు మంచిగా చదివి ఉన్న స్థాయికి ఎదిగితేనే ఒక గ్రామం ఒక మండలం కాకుండా విద్యార్థి తల్లిదండ్రులు పాటు విద్యను బోధించే ఉపాధ్యాయులు కూడా ఎంతో మంచి పేరు సాధించిన వారు అయితారని ఆయన తెలియజేశారు. మనం చదివే ప్రతి ఒక్కటి ఒక గోల్ పెట్టుకొని చదివితేనే అప్పుడే మనం గోల్స్ సాధించగలమని ఆయన అన్నారు.మోటివేషనల్ స్పీకర్ ఉరుకుందు శెట్టి మాట్లాడుతూ...సక్సెస్ మంత్ర గురించి వివరించారు.మైండ్ సెట్ ను సానుకూల దృక్పథం కలిగి ఉండాలని, అవైడ్ అట్రాక్షన్, మొబైల్,టీవీ లకు దూరంగా ఉండాలని, అతినిద్ర,వాయిదావేయడం,బద్ధకం,నెగెటివ్ థింకింగ్ వదిలేయాలని,నోట్స్ ప్రిపరేషన్ చేసుకోవాలని,టైం మేనేజ్మెంట్ ను నిర్వర్తిస్తూ,రెవిజన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో గట్టు ఎస్సై కేటీ మల్లేష్, మాజీ సర్పంచులు శంకరన్న, ఆంజనేయులు గౌడు, షడ్రిక్ కే నర్సింలు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మోహన్ రెడ్డి, అయ్యా స్వామి, గ్రామ పెద్దలు శివప్ప, గూరన్న, సునందు, ఈ తిరుమల గౌడ్, నర్సింలు, దండోరా ఉపాధ్యక్షుడు తిమ్మన్న, దేవన్న, వీరన్న, కే నర్సింలు, వేమారెడ్డి, రామచంద్ర గౌడ్, జయరాం గౌడ్, బసన్ గౌడు, పుల్లయ్య, బజారి, వడ్డే నాగన్న, భాస్కర్ ప్రవీణ్, సుదర్శన్ అశోక్ రాజు, మధుకర్, కే ఉరుకుంద, గ్రామ యువకులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు కిస్మత్ పూర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

బండ్లగూడ, జనవరి 29(ప్రభాత ఉదయం) కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ డిఫెన్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజ్ తెలిపారు.. కిస్మత్‌పూర్ డిఫెన్స్ కాలనీ విద్యుత్ ఫీడర్ ప్రభావిత ప్రాంతాలైన ఆర్వీ నిర్మాణ్, ట్రంప్ విల్లా, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రామ్ కీ విల్లా, క్వాదర్ ఎన్ఆర్ఐ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. విద్యుత్ పనుల నిర్వహణ , చెట్ల కొమ్మలను తొలగించడానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.





స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

## మౌని అమావాస్య సందర్భంగా ఆలయాలకు పోటెత్తిన భక్తులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి29(ప్రభాత ఉదయం) మౌని అమావాస్య సందర్భంగా బుధవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. కేటిదొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం, ధరూర్ మండలం చింతరేవుల శ్రీఆంజనేయ స్వామి ఆలయం , మల్దకల్ శ్రీస్వయంభూ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయం, బీచుపల్లి శ్రీఆంజనేయ స్వామి ఆలయం , తదితర ప్రసిద్ధ ఆలయాల్లో మౌని అమావాస్య సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అఖండ భజనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కేటిదొడ్డి, ధరూర్ మండల కేంద్రంతో పాటు, పరిసర గ్రామాల ప్రజలు, కర్ణాటక ప్రజలు పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, చింతరేవుల ఆంజనేయస్వామి స్వామి వార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయాల్లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### కన్నుల పండువగా స్వామీ వారి కళ్యాణోత్సవం

కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. బుధవారం తెల్లవారుజామున ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం ప్రాతఃకాల పూజలు, అభి షేకం, దీక్షా హెూమం, శాంతిహెూమం, పూర్ణాహుతి, చక్ర స్నానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంత రం అలివేల మంగ సమేత లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహామంగళ హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమాని నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలతోపాటు అన్నదానం నిర్వహించారు.

### స్వామి వారిని దర్శించుకున్న జిల్లా విద్యా శాఖ సమన్వయ అధికారి

గద్వాల: శ్రావణా నక్షత్ర యుత మౌని అమావాస్య సందర్భముగా కేటిదొడ్డి మండలం పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని జిల్లా విద్యా శాఖ సమన్వయ అధికారి హంపయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. దర్శన అనంతరం ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించారు. అనంతరం వెంకటాపురం ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు.




స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ పై పోస్టర్ ను విడుదల చేస్తున్న కలెక్టర్ సంతోష్

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి నైపుణ్య శిక్షణ

### కలెక్టర్ సంతోష్

### తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ జాబ్ డ్రైవ్ గోడపత్రిక ఆవిష్కరణ

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి29(ప్రభాత ఉదయం) జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. బుధవారం ఐ.డి.ఓ.సిలోని తమ ఛాంబర్ నందు ఎం.ఏ.ఎల్.డీ. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ జాబ్ డ్రైవ్ గోడపత్రికను జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని సూచిస్తూ, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యూలాండ్ లాబొరేటరీస్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో జనవరి 30 వ తేదీ ఉదయం 9:30 గంటలకు ఎంఏఎల్డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వర్చ్యువల్ క్లాస్ రూమ్ లో జాబ్ డ్రైవ్ నిర్వహిస్తారని తెలిపారు. ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ జాబ్ మేళాలో 18 నుండి 23 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు ఇంటర్మీడియట్ (ఎంపిసి బైపీసి), 2022, 2023, 2024 డిగ్రీ ఉత్తీర్ణత లేదా ఫెయిల్, 2021, 2022, 2023, 2024 బీఎస్సీ కెమిస్ట్రీ పాసైన వారు మరియు 2025 ఫైనల్ ఇయర్ విద్యార్థులు కూడా అర్హులు అని తెలిపారు. అభ్యర్థులకు తెలుగు భాషలో ప్రావీణ్యం, ఇంగ్లీష్‌పై ప్రాథమిక అవగాహన అవసరమని అన్నారు.ఎంపికైన అభ్యర్థులకు వార్షిక వేతనం రూ. 2,00,000 ఉంటుందని, అదనంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉన్నత విద్యకు ప్రత్యేక సహాయం, ఉచిత రవాణా సౌకర్యం, సబ్సిడీ క్యాంటీన్ భోజనం, రాత్రి షిఫ్ట్ అలవెన్స్ వంటి ప్రయోజనాలు కల్పించనున్నట్లు తెలిపారు. అర్హతలు కలిగిన ప్రతి అభ్యర్థి ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు కళాశాల ప్రిన్సిపాల్ షేక్ కాలందర్ భాషా, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రాధిక, కళాశాల టీఎస్‌కేసీ సమన్వయకర్త సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608